W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

27-1-2026







# కారేపల్లిలో రూల్స్ సపరేట్

- రాజ్యాంగ విరుద్ధమా... అధికార దుర్వినియోగమా..?
- రిపబ్లిక్ డే ఆనవాయితీని మంట కలిపిన అధికారులు
- జీపీ సెక్రటరీ లు ఆవిష్కరించాల్సిన జాతీయ జెండాలను ఎగరేసిన సర్పంచ్‌లు
- కారేపల్లి మండలంలో 41 జీపీల్లో సర్పంచులదే జెండా

11

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ రాజధానిలో భారత రాష్ట్రపతి జాతీయ జెండాను ఆవిష్కరించారు... రాష్ట్ర రాజధానిలో గవర్నర్ త్రివర్ణ పతాకం ఎగురవేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో కలెక్టర్ జెండాను ఎగరవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జెండాను ఆవిష్కరించారు.



# నల్ల బంగారం నాణ్యతపైనే సింగరేణి భవిష్యత్

## బొగ్గును తక్కువ ధరకు అమ్మినప్పుడు మాత్రమే మార్కెట్లో నిలబడతాం



- నాణ్యతతోనే బొగ్గుకు డిమాండ్
- మార్కెట్ లో పోటీ పడాల్సిన పరిస్థితి ఏర్పడింది
- నష్టాలతో గతంలో రెండు సార్లు బి.ఐ.ఎఫ్.ఆర్ లోకి వెళ్ళింది
- సమిష్టిగా పనిచేసి కంపెనీని రక్షించుకున్నారు
- రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలి
- సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ భాస్కర్

04

బొగ్గు అమ్ముకుంటేనే సింగరేణి కంపెనీని నడపగలమని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ భాస్కర్ అన్నారు. కంపెనీ విజయవంతంగా ముందుకు పోతేనే కార్మికులకు ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించగలమని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి ప్రకాశం స్టేడియంలో సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్మన్ కృష్ణ భాస్కర్ ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.

భద్రాద్రి బ్యూరో, మహా

## ప్రజా సేవకులుగా అధికారుల పని చేయాలి



ప్రజా సేవకులుగా అధికారులు పని చేయాలని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అదేవి ధంగా చూడాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. ఐడిఓసి కార్యాలయంలో, ప్రగతి మైదానం సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా కలెక్టర్ జాతీయ జెండా ఆవిష్కరించారు.

07



తల్లాడ ఖమ్మం జిల్లా, మహా క్యాలెండరును ఆవిష్కరించిన తల్లాడ మేజర్ గ్రామ పంచా యతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు చిన్నబ్బాయి ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, అధికారులు, ఎంపీ ఓ ఎంపీడీవో పంచా యతీ ఈవో వార్డ్ మెంబర్లు ప్రజాప్రతి నిధులు మహా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు



## దమ్మపేటలో ఆధ్యాత్మిక వైభవం

1500 మందితో సహస్రగళ గీతా పారాయణం

07








# ప్రజాస్వామ్యానికి ప్రతీకగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### స్వాతి స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ నీలిమ చౌదరి

## స్వాతి స్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** గణతంత్ర దినోత్సవం భారతదేశ ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుందని స్వాతి స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ నీలిమ చౌదరిలు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ పట్టణంలో ఉన్న బుల్లోరిగూడెంలో ఉన్న స్వాతి స్కూల్లో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత స్కూల్ ఆవరణలో జాతీయ జెండాను ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ నీలిమ చౌదరీలు ఆవిష్కరించి ప్రసం గించారు. స్వాతంత్ర సమరయోధుల పోరాట ఫలితంగా ప్రపంచంలోనే భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థగా ప్రజలే పాలకులుగా మారిన దేశంగా నిలిచిందని అభిప్రా యపడ్డారు. భారత రాజ్యాంగం అమలైన రోజుతోపాటు ప్రజాస్వామ్యం న్యాయం స్వేచ్ఛ ఐక్యత యువత ప్రేరణ జాతీయ గర్వం వంటి ఎన్నో అంశాలను గణతంత్ర దినోత్సవం ప్రతిబింబిస్తుందని చెప్పారు. మన గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థలో హక్కులతోపాటు బాధ్యతలు కూడా ఉంటాయనే విషయాన్ని అన్ని వర్గాల ప్రజలు గ్రహించాలని కోరారు. గణతంత్ర దినోత్సవం రోజున భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు, స్వాతంత్ర సమరయోధుల సేవల ను స్మరించుకొని వారు చూపిన మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు. అనంతరం చిన్నారులు అందరూ ఒకరికి మించి ఒకరు పోటీపడి సాంస్కృతిక కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ నీలిమ చౌదరి, కరస్పాండెంట్ శ్రీనివాస్ చౌదరి, కోఆర్డినేటర్ భవాని, విజయలక్ష్మి, తిరుపతమ్మ, స్వప్న, కావ్య, రాజేశ్వరి, కళ్యాణి, ప్రియాంక, అర్చన, సమత, శ్రావణి, నయీమ్, బాలాజీ, స్వాతి, శ్యామల సుప్రియ శ్రీనివాస్, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.










FOLLOW: @ANNTELUGU
27-1-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



తల్లాడ ఖమ్మం జిల్లా, మహా క్యాలెండరును ఆవిష్కరించిన తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వర రావు చిన్నబ్బాయి ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, అధికారులు, ఎంపీ ఓ ఎంపీడీవో పంచాయతీ ఈవో వార్డ్ మెంబర్లు ప్రజాప్రతినిధులు మహా క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

## మణుగూరు ప్రజా భవన్‌లో ఘనంగా రిపబ్లిక్ డే



**మణుగూరు టౌన్, మాహా:** 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని మణుగూరు ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో సోమవారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు అవగాహన చేసుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ ప్రజాస్వామ్య బలోపేతానికి అందరూ కలిసి ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నామని, నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయంస్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు , తోగ్గుడెం సర్పంచ్ మడకం కృష్ణ , గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత , కట్టు మల్లారం సర్పంచ్ జిగిడి ప్రసాద్ , సింగారం మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ గాండ్ల సురేష్ , కూనవరం ఉపసర్పంచ్ కోటుం మనోజ్ కుమార్ , మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా , ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస్ రెడ్డి , మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య వార్డు సభ్యులు కోలపిన్ని మానస , కృష్ణవేణి , శ్వేతన్ , మాదాడి రాజేష్ , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , గుండ గాని నాగేశ్వరావు , పాతూరి వెంకన్న, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి , దొబ్బల వెంకటప్పయ్య , 12 టైర్ యూనియన్ సెక్రటరీ సురేందర్ రెడ్డి , కాటబోయిన నాగేశ్వరరావు , బొగ్గు ముఠా అధ్యక్షులు నీరుడు రాంబాబు , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , పోలమూరి రాజు , పగిడేరు మాజీ సర్పంచ్ తాటి బిక్షం , కురం రవి , బానోత్ లక్ష్మణ్ , జీవి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్న పీడీ వీరన్న



**పినపాక,మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా సోమవారం ఏడుల్లా బయ్యారం జిల్లా పరిషత్ పీడీ వీరన్న గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్నారు. పినపాక మండలం ఈ.బయ్యారం గ్రామంలో 69వ జాతీయస్థాయి కబడ్డీ పోటీలను ఘనంగా నిర్వహించినందుకు పీడీ వీరన్నకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రశంసా పత్రం అందింది. జాతీయ స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చినందుకు కలెక్టర్ ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాభిమానులు, అధికారులు పీడీ వీరన్నను అభినందించారు.



అశ్వాపురం:గణతంత్ర దినోత్సవం సందర్భంగా అశ్వాపురం తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన తహసిల్దార్ మణిధర్, ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ తసిల్దార్ రాజేశ్వర్ రావు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పినపా:క మండల వ్యాప్తంగా ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు. ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అధికారులు. పినపాక తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని తహశీల్దార్ గోపాలకృష్ణ ఆవిష్కరించారు.





అశ్వాపురం:మండల కేంద్రంలో గౌతమి నగర్ కాలనీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న భారజల బోర్డు చైర్మన్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సత్యకుమార్



అశ్వాపురం మండలం రామచంద్రాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవం వేడుకలలో సర్పంచ్ బూరెడ్డి స్వాతి వెంకటరెడ్డి జాతీయ జెండా ను ఆవిష్కరించారు.



మణుగూరు మండల రైతు వేదికలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలోమండల వ్యవసాయ విస్తరణ అధికారిడా. కొమరం లక్ష్మణరావుజాతీయ జెండాను ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఉత్తమ ఎంపీడీవోగా సంకీర్త్

**పినపాక, మహా:** మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న పినపాక ఎంపీడీవో సంకీర్త్ గణతంత్ర వేడుకలు సందర్భంగా సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవో అవార్డును అందుకున్నారు.

## ఉత్తమ ఏఈఓగా నాగేశ్వరరావు



**పినపాక,మహా:** మండలం లో వ్యవసాయ శాఖలో ఉత్తమ సేవలందించినందుకు పినపాక మండలం జానంపేట ఏఈఓ నాగేశ్వరరావు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించిన నాగేశ్వరరావును అధికారులు, సహచరులు అభినందించారు. రైతులకు నాణ్యమైన సేవలు, వ్యవసాయ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తించి ఈ గౌరవం లభించిందని పేర్కొన్నారు.

## విద్యుత్ కార్యాలయం ఏఎల్ఎంకు ఉత్తమ అవార్డు



**పినపాక,మహా:** మండలం ఈ బయ్యారం సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సిహెచ్ మురళీకృష్ణ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని గణతంత్ర దినోత్సవం సందర్భంగా అందుకున్నారు. మురళీకృష్ణ జానంపేట, భూపతిరావుపేట ఏఎల్ఎం గా విధులు నిర్వహించడంలో తాను చూపిన ప్రతిభకు ఈ అవార్డు దక్కింది. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. తన సేవను గుర్తించి అవార్డు అందజేసిన అధికారులకు, స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## కిష్టారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం



**సత్తుపల్లి, మహా:** మండల పరిధిలోని కిష్టారం గ్రామపంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర సమరయోధులకు నివాళులు తెలుపుతూ భారీ ర్యాలీ నిర్వహిస్తూ పంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ నరుకుళ్ళ రాజేశ్వరి అప్పారావు మువ్వన్నెల జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ సర్పంచ్ హోదాలో జాతీయ జెండా ఎగరవేయడం గర్వంగా ఉందని, దేశం కోసం ప్రాణాలు అర్పించి బ్రిటిష్ పరిపాలకుల చేతుల నుండి దేశాన్ని విడిపించి నేడు సంపూర్ణ స్వాతంత్రాన్ని భారతదేశానికి అనుగ్రహించిన స్వాతంత్ర సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఎం.వి రమణ, కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యు.సి కార్యదర్శి నరుకుళ్ళ అప్పారావు, ఉప సర్పంచ్ శీలం నాగరాణి, ములకలపాటి విష్ణువర్ధన్ రావు, కొడిమెల్ల అప్పారావు, మాజీ సర్పంచ్ రేణుక ఈశ్వర్, కొత్త లక్ష్మి, మారోజు నాగేశ్వరరావు, శీలం వెంకటేశ్వరరావు, మారోజు శ్రీను 12 వార్డుల వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పినపాక(కరకగూడెం),మహా:** కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి ప్రాణంగా, ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. లౌకికత్వం,సమానత్వమే రాజ్యాంగం ముఖ్య ఉద్దేశమని, భారతదేశానికి రాజ్యాంగం కవచంలాంటిది అన్నారు..స్వాతంత్రం కోసం జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింసా, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు. టీపీసీసీ సభ్యులు డాక్టర్. చందా సంతోష్ కుమార్, నియోజకవర్గ మహిళా నాయకురాలు పోలేబోయిన శ్రీవాణి,సర్పంచ్ పోలేబోయిన సుజాత, తాటి గూడెం ఉపసర్పంచ్ గాంధర్ల రామనాథం,మాజీ సర్పంచ్ పోలేబోయిన తిరుపతయ్య మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల నాయకులు ఎర్ర సురేష్,జలగం కృష్ణ,గోగ్గలి రవి తదితరులు పాల్గొన్నారు.





# నల్ల బంగారం నాణ్యతపైనే సింగరేణి భవిష్యత్

**భద్రాద్రి బ్యూరో, మహా:** బొగ్గు అమ్ముకుంటేనే సింగరేణి కంపెనీని నడపగలమని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ భాస్కర్ అన్నారు. కంపెనీ విజయవంతంగా ముందుకు పోతేనే కార్మికులకు ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించగలమని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి ప్రకాశం స్టేడియంలో సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్మన్ కృష్ణ భాస్కర్ ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బొగ్గును అమ్ముకోవాలంటే మార్కెట్లో పోటీ కనుగుణంగా మన బొగ్గు ధర తగ్గాలని నాణ్యత ప్రమాణాలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రెండు ఇప్పుడు మన ముందు ఉన్న అత్యంత కీలకమైన సవాళ్లు అని పేర్కొన్నారు. ఈ సవాళ్లను అధిగమించడానికి ప్రతీ అధికారి ఉద్యోగి కార్మికుడు సూపర్వైజర్ ప్రతీ ఒక్కరూ కృషి చేసినప్పుడు మాత్రమే మన కంపెనీకి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఆ దిశగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని వినియోగదారుల విశ్వాసం పొంది ముందుకు పోవాలని సూచించారు. దేశంలో అనేక ప్రభుత్వ సంస్థలు ఉన్నాయి వీటిలో కొన్ని సంస్థలు మాత్రమే అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని ఇప్పటికీ కొనసాగుతూ ముందుకు పోతున్నాయని వివరించారు. వీటిలో మన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కూడా ఒకటని పేర్కొన్నారు. 1990 దశకంలో తీవ్ర నష్టాలతో రెండు సార్లు బి.ఐ.ఎఫ్.ఆర్ వరకు నివేదించబడినప్పటికీ కార్మికులు అధికారులు కార్మిక సంఘాలు సమిష్టిగా పని చేసి సింగరేణి కంపెనీని రక్షించుకున్నారని చెప్పారు.

ఇప్పటి వరకు మనం దేశంలోనే ఒక అగ్రగామి సంస్థగా వెలుగుతూ వచ్చాయని అయితే నేడు మనం ప్రభుత్వ సంస్థలతోపాటు ప్రైవేటు సంస్థలతో కూడా బొగ్గు మార్కెట్ లో పోటీ పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు. ముఖ్యంగా నాణ్యతా ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. మారిన ప్రభుత్వ విధానాల ప్రకారం మనం కూడా పోటీ మార్కెట్లో నిలబడటం కోసం అత్యుత్తమ పనితీరు నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. ఇప్పటి వరకు బొగ్గు రంగంలో ప్రభుత్వ సంస్థలదే ఆధిపత్యంగా ఉన్నది కానీ ఇకపై ఆ పరిస్థితి ఉండడం లేదన్నారు. దేశంలో ఉన్న విద్యుత్ సంస్థల వారు తమకు నచ్చిన చోట నాణ్యమైన బొగ్గును కొనుగోలు చేసే వెసులుబాటు ఇప్పుడు కల్పించబడిందని వివరించారు. గతంలో మాదిరిగా మన దగ్గర కొనాలి అనే నిబంధన కానీ అనుబంధం గానీ ఇకపై కొనసాగుతుందన్న భరోసా లేదన్నారు.మనం నాణ్యమైన బొగ్గును తక్కువ ధరకు అమ్మినప్పుడు మాత్రమే ఈ పోటీ మార్కెట్లో నిలబడతామన్నారు. కానీ మన సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి ఖర్చు ఇతరులతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉందని దీనిని తగ్గించుకోవడం కోసం మనం ప్రయత్నిస్తున్నప్పటికీ అది పూర్తిగా సఫలం కావడం లేదన్నారు. బొగ్గు ఉత్పత్తి ధర ఖచ్చితంగా తగ్గించుకోవలసిన పరిస్థితులు మన ముంగిట్లోకి వచ్చాయన్నారు. ఉత్పత్తి ఖర్చు తగ్గిస్తేనే మనం తక్కువ ధరకు బొగ్గు అమ్మ గలుగుతామని పేర్కొన్నారు. అప్పుడు మాత్రమే వినియోగదారుడు మన దగ్గర బొగ్గు కొంటారన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. బొగ్గు ధర ఒక్కటే కాదు నాణ్యత ప్రమాణాలు కూడా పాటించాలన్నారు. నాణ్యత తక్కువ ఉన్న బొగ్గును మన వినియోదారులు తీసుకోవడం లేదన్నారు. ఎటువంటి మొహమాటం లేకుండా నాణ్యత లేని బొగ్గు మాకు వద్దు అని చెప్తున్నారని ఇది అందరూ ఆలోచించాల్సిన విషయం అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు పోతు మన దేశ ప్రగతికి తమ వంతుగా కృషి చేయాలని సింగరేణి చైర్మన్ కృష్ణ భాస్కర్ అన్నారు. ఎంతోమంది దేశ భక్తుల త్యాగాల ఫలితంగా మనం స్వాతంత్రాన్ని సంపాదించుకున్నామన్నారు. స్వాతంత్రం తరువాత మన దేశాన్ని ఏ విధంగా ముందుకు తీసుకుపోవాలనే విషయంపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన ఒక గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామని తెలిపారు. దీని ప్రకారం భారతీయులందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించబడ్డాయని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో దేశంలో జీవించే అవకాశం దక్కిందన్నారు. అనేక కులాలు మతాలు భాషలు ఉన్న మన భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంతో ముందుకు నడవడానికి మన రాజ్యాంగమే ప్రధాన కారణం మార్గదర్శి కూడా అన్నారు. రాజ్యాంగం చూపిన బాటలో మన దేశం ఇప్పటివరకు సంపూర్ణ ప్రజాస్వామ్యాన్ని పాటిస్తూ ప్రగతి పథంలో ముందుకుపోతుందన్నారు. మనతో పాటు స్వాతంత్రం సాధించిన అనేక దేశాల్లో తిరుగుబాట్లు సైనిక పాలనలు నడుస్తుండగా మన దేశం మాత్రం పూర్తి ప్రజా స్వామ్యంతో ముందుకు పోతుందన్నారు. ఇది మన యొక్క రాజ్యాంగం గొప్పతనం అని చెప్పక తప్పదన్నారు. రాజ్యాంగాన్ని అమలు జరుపుకున్న ఈ దినం ఎంతో సుదినం అన్నారు. దేశ స్వాతంత్రం కోసం దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి త్యాగాలు చేసిన మహనీయులకు మన అందరి తరపున జేజేలు పలుకుదామన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు జిఎంలు ఏజీఎంలు ఇతర డిపార్ట్మెంట్ అధికారులు సూపర్వైజర్ సిబ్బంది సన్మాన గ్రహీతలు ఉద్యోగులు కార్మికులు వివిధ ప్రభుత్వ ప్రవేట్ పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ఏదులాపురం మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

**ఏదులాపురం, మహా:** రాబోయే రోజుల్లో ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన (రోల్ మోడల్) మున్సిపాలిటీగా తీర్చుదిద్దడమే తన లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో సుమారు రూ. 2.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సి.సి. రోడ్లు, డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.





## రైతు సంక్షేమానికి పెద్దపీట

సంక్షేమ పథకాల అమలులో ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు కింద రూ. 10 వేలు మాత్రమే ఇస్తే, తమ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ. 12 వేలు అందిస్తూ రైతులకు అండగా నిలుస్తోందని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ప్రజల దీవెనలు తమ ప్రభుత్వంపై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిధుల వరద.. అభివృద్ధి బాధ్యత నాదే..

ఈ పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి కోట నారాయణపురంలో రూ. 22.6 లక్షలతో సి.సి. డ్రైను నిర్మాణానికి, ఎస్సీ బీసీ కాలనీలో రూ. 72 లక్షల వ్యయంతో అంతర్గత సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే గుదిమళ్ళలో రూ. 44.55 లక్షలతో, ఇందిరమ్మ కాలనీ-1లో రూ. 75.85 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. వీటితో పాటు నంద్యాతండాలో రూ. 26.55 లక్షల వ్యయంతో డ్రైన్లు, జంగాల కాలనీలో రూ. 14.10 లక్షలతో సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే పూర్తి బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

## కమీషన్ల కోసమే గత ప్రభుత్వం ఆరాటం..

ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సభల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి ఘాటు విమర్శలు చేశారు. “కాళేశ్వరం ప్రాజెక్టు కడితే లక్షల కోట్ల కమీషన్లు వస్తాయనే ఆశతోనే గత పాలకులు దానిపై దృష్టి పెట్టారు. కానీ పేదలకు ఇళ్లు కడితే కమీషన్లు రావనే సాకుతో ఆ పథకాన్ని పూర్తిగా విస్మరించారు” అని మండిపడ్డారు. పేదవారి కష్టం తెలిసిన ప్రభుత్వం తమదని, అందుకే అర్హులైన ప్రతి పేదవానికీ ఇళ్లతో పాటు ఇళ్ల స్థలాలు కూడా ఇస్తామని ప్రకటించారు.





# సింగరేణి జీఎం కార్యాలయంపై ఎగిరిన మువ్వన్నెల జెండా

**సత్తుపల్లి, మహా:** నూతనంగా ఏర్పాటు చేసిన సత్తుపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం సత్తుపల్లి ఏరియా ప్రథమ జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కు ఎస్.అండ్ పి.సి సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాలల ఎన్.సి.సి విద్యార్థులు కవాతులు నిర్వహించి గౌరవ వందనం తెలిపారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి బొగ్గు ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన సత్తుపల్లి ఏరియాకు మొట్టమొదటి జనరల్ మేనేజర్ నియమించబడి నూతన జిఎం కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయడం గత జన్మ సుకృతంగా భావిస్తున్నట్లు జి.ఎం శ్రీనివాస్ తెలిపారు. ఇదే స్ఫూర్తితో కార్మికులు తమ విధులను అంతఃకరణ శుద్ధితో నిర్వర్తించి సత్తుపల్లి ఏరియాను అగ్రగామిగా నిలపడంతో పాటు, సంస్థ ఉనికిని కాపాడాలని కోరారు. అనంతరం విధులలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులను శాలువాతో సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికలో సింగరేణి ప్రభావిత ప్రాంత పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆకర్షణగా నిలిచారు. గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి హాజరైన సింగరేణి అధికారులు, కార్మిక కుటుంబ సభ్యులకు, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షురాలు లక్ష్మీ శ్రీనివాస్, ఎస్.ఓ టు జి.ఎం బి.శ్రీనివాస్, సీ.ఎం.ఓ.ఏ రమేష్, కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ సునీల్ వర్మ, జే.వి.ఆర్ ఓ.సి మేనేజర్ రాజేశ్వరరావు, మేనేజర్ ఆపరేషన్ కళ్యాణ్ రామ్, సత్తుపల్లి ఏరియా ప్రథమ ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ బిజ్జా కోటేశ్వరరావు, ఏ.ఐ.టీ.యూ.సీ సముద్రాల సుధాకర్ అధిక సంఖ్యలో సింగరేణి కార్మికులు, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

# పవర్ ప్రాజెక్టులపై సింగరేణి దృష్టి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** సింగరేణి సంస్థ అభివృద్ధికి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకొని రక్షణ నాణ్యతతో కూడిన బొగ్గును వినియోగదారులకు అందించేందుకు గాను ప్రతి ఒక్కరు తమ విధులను సమర్ధవంతంగా సక్రమంగా రక్షణతో నిజాయితీతో నిర్వహించాలని సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం శాలెం రాజు అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో అదేవిధంగా రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో జాతీయ పతాకాన్ని జిఎం శాలెం రాజు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంధన అవసరాలను తీరుస్తూ విద్యుత్తుతో పాటు మరిన్ని అనుబంధ సంస్థలకు అవకాశాలను కల్పిస్తున్న సంస్థ మన బొగ్గు పరిశ్రమని పేర్కొన్నారు. 138సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ దక్షిణ భారత దేశంలోని ఇంధన అవసరాలను తీరుస్తున్న అతి పెద్ద బొగ్గు పరిశ్రమ సింగరేణి అని అన్నారు. బొగ్గు ఉత్పత్తి లోనే కాకుండా పవర్ ఉత్పాదనలో కూడా సంస్థ ముందుకు సాగుతునంధుకు సంతోషముగా ఉందన్నారు. అన్ని ఏరియాలలో సోలార్ ప్లాంట్లను వేగవంతముగా నిర్మాణం చేపట్టి సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. జి?కే?ఓ?సిని మూసివేస్తున్నందున కొత్తగూడెం ఏరియా విస్తరణలో భాగంగా ప్రస్తుతం ఉన్న వి?కే?-7 భూగర్భ గనిని వి?కే కోల్ మైన్స్ ఉపరితల గనిగా చేయుటకు నూతనంగా అనుమతులు రావడం జరిగిందన్నారు. ఈ వి?కే కోల్ మైన్స్ ఉపరితల గని మట్టి తొలగించు పనులు కూడా జరుగుతున్నాయని అతిత్వరలోనే బొగ్గు ఉత్పత్తిని చేయనున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజుతో పాటుగా కొత్తగూడెం ఏరియా ఎస్ఈడబ్ల్యూఏ అధ్యక్షురాలు జి.మధుర వాణి, కొత్తగూడెం ఏరియా ఏ?ఐ?టి?యూ?సి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జే.గట్టయ్య, ఐ?ఎన్?టి?యూ?సి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎంవి.నరసింహారావు, ఎస్.ఓ.టు జిఎం జి?వి.కోటి రెడ్డి, ఏరియా ఇంజినీర్ కే.సూర్యనారాయణరాజు పాల్గొన్నారు.



## ఉత్తమ కానిస్టేబుల్‌గా సారయ్య



**పినపాక, మహా:** మండల పరిధి ఏడుల్లా బయ్యారం పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సారయ్య గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు. పోలీస్ శాఖలో ఉత్తమ ఉద్యోగ సేవలు అందించినందుకు కలెక్టర్ చేతుల మీదుగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రంను అందుకున్నారు. ఉత్తమ కానిస్టేబుల్ సారయ్య ను పలువురు అభినందించారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.తెల్లం



**భద్రాచలం,మహా:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, శ్రీ కనకదుర్గమ్మ ఆటో స్టాండ్ లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు జాతీయ జెండా ఎగురవేశారు.అలాగే మండల నాయకులు యూనియన్ నాయకులతో కలిసి పలు ప్రాంతాల్లో జండా ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.తెల్లం మాట్లాడారు. మహనీయుల చూపిన దారిలో ప్రతి పౌరుడు నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థ ల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## బోర్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా.



**దమ్మపేట ,మహా :** మండల పరిధిలోని నాచారం గ్రామంలో సోమవారం మాజీ శాసనసభ్యులు ,బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జీ మెచ్చా నాగేశ్వరరావు నూతనంగా ఏర్పాటు చేసిన త్రాగునీటి బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో జగదాంబ కాలనీవాసులకు త్రాగునీటి ఎద్దడి ఉందని తన దృష్టికి వచ్చిందని తెలిపారు. స్థానికంగా ఉన్న బిఆర్ఎస్ నాయకులు చీకటి రామారావు ఈ విషయం పదేపదే తన దృష్టిలో ఉంచడంతో తన స్వంత ఖర్చుతో త్రాగునీటి బోరు ఏర్పాటు చేయించి ,నేడు ప్రాంభించడం జరిగిందని మెచ్చా తెలిపారు. సమస్య పరిష్కారం కావడంతో కాలనీ వాసులు మెచ్చాకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ ఉద్యోగిగా శివ సాయి బాలాజీ



**బూర్గంపహాడ్ మహా:** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం ఐడిఓసి కార్యాలయ ఆవరణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ల చేతులమీదుగా జిల్లా రోల్ అవుట్ మేనేజర్ గా గుద్దేటి శివ సాయి బాలాజీ ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా శివ సాయి బాలాజీ మాట్లాడుతూ ఐఆర్డిపి ప్రాజెక్టులో ఉత్తమ విధి నిర్వహణకు ఉత్తమ ఉద్యోగి అవార్డు రావడం తనకు గర్వంగా ఉందని అన్నారు. ఈ అవార్డుకు తనను ఎంపిక చేసినందుకు డిఐఒ టీవీవికెఆర్ ప్రసాద్ కు మార్గ నిర్దేశం చేసిన ఎస్ఆర్ఎం దేవరకొండ అమిత్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాజ్యాంగ పరిరక్షణతోనే ప్రజాస్వామ్యానికి భద్రత

- ప్రజాస్వామ్య విలువల కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ఘనంగా గణతంత్ర వేడుకలు





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** రాజ్యాంగ పరిరక్షణతోనే ప్రజాస్వామ్యానికి భద్రత ఉంటుందని ప్రస్తుత పరిస్థితిలో ప్రజాస్వామ్యన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతీ భారతీయ పౌరిడిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. 77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిపిఐ ప్రజాసంఘాలు పంచాయతీ పాలకవర్గ ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కొత్తగూడెం నియోజకవర్గవ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు గ్రామ పంచాయతీ కార్యాలయాలు కార్మికుల అడ్డాలు బస్తీ సెంటర్లు పార్టీ కార్యాలయాల్లో పర్యటించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లే దేశంలోని అణగారిన వర్గాలకు హక్కులు లభిస్తున్నాయని ఆ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల కోసం ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. దేశ సమగ్రతకు భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచే గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ చాటాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్య ప్రజల నుంచి పట్టణాల్లోని కార్మికుల వరకు అందరి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, భూక్య దస్రు, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు, నాయకులు వంగ వెంకట్, నేరెళ్ల రమేష్, గెడ్డాడు నగేష్, యూసుఫ్, ధర్మరాజు, సత్యనారాయణాచారి, రత్నకుమారి, షాహీన్, విజయలక్ష్మి, కైసర్, మిర్యాల రాముపాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**బూర్గంపహాడ్ మహా:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల లో సోమవారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కేఆర్ కే ప్రసాద్, ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై మేడాప్రసాద్ లతోపాటు 18 గ్రామ పంచాయతీల పరిధిలో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు ,కార్యదర్శులు జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సంచెల్ల రామాపురం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాజ్యాంగ ఆవిర్భావాన్ని స్మరించుకుంటూ,దేశభక్తిని పెంపొందించే లక్ష్యంతో 77 అడుగుల భారీ త్రివర్ణ పతాకం ఆవిష్కరణతో గ్రామం లో ర్యాలీ ని పంచాయతీ సర్పంచ్ సురేందర్ తో కలసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాన్సింగ్ ప్రారంభించారు .భారీ పతాకంతో గ్రామం లో ర్యాలీ నిర్వహించి జాతీయ భావం పెంపొందేల నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయురాలు శిరీషాబాయి, గ్రామ పెద్దలు జంపన్న, నారాయణ, వెంకటేశ్వర్లు, రాంబాబు, సమ్మయ్య , వార్డు మెంబెర్స్, లక్ష్మి, కవిత, విద్యార్థుల తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు యువత విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో గణతంత్రం దినోత్సవ వేడుకలు

**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పాఠశాల అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం అనగా భారత రాజ్యాంగం నిర్మించుకున్న రోజు అని, ఈ రాజ్యాంగాన్ని రచించడానికి రెండు సంవత్సరాల పదకొండు నెలల పదునేనిమిది రోజులు పట్టిందని, 299 మంది సభ్యుల తో రూపొందించగా 284 మంది సభ్యులు సంతకాలు చేసారని, అమలులోకి వచ్చింది మాత్రం 1950 జనవరి 26 న అని, రాజ్యాంగం వలన మన చట్టాలను, హక్కుల ను మనం సాదించుకున్నాము అని, ముసాయిదా కమిటీ చైర్మన్ గా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వ్యవహరించారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రబంధ కార్యకారిణి సభ్యులు పై వెంకటేశ్వర్లు, కార్యదర్శి పోదిల పుల్లయ్య, సహకార దర్శి ఒరుగంటి సురేష్ కుమార్, జిల్లా ప్రచారక్ వెంకటేశ్వర్లు, గురుకుల పాఠశాల లెక్చరర్ ప్రవీణ్, ఆవాస ప్రముఖులు రాంబాబు, ఆచార్య బృందం విద్యార్థి పాల్గొన్నారు.

# ప్రజా సేవకులుగా అధికారుల పని చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ప్రజా సేవకులుగా అధికారులు పనిచేయాలని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అదేవిధంగా చూడాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. ఐడిఓసి కార్యాలయంలో, ప్రగతి మైదానం సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా కలెక్టర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఉద్యోగ జీవితం ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా సాగాలని, మన సేవా కాలం ప్రజల అభ్యున్నతికే అంకితమవాలని సూచించారు. దేశభక్తుల త్యాగాలు, ఆశయాల స్ఫూర్తితో భారత సంస్కృతి ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని ప్రజలకు తెలియజేయడంలో ఎంతో సంతోషంగా ఉందన్నారు. మహిళల సంక్షేమం దిశగా అమలవుతున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబడుతుందన్నారు. ఈ పథకం మహిళల భద్రత, స్వేచ్ఛ, ఆర్థిక భారం తగ్గింపులో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్యక్రమం అమలు అవుతుందన్నారు. కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు ఉచిత పరీక్షలు ఆరోగ్య శిబిరాలు మహిళల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో రైతును రాజును చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వ విధానాలు అమలవుతున్నాయని తెలిపారు. రైతు రుణ మాఫీ, రైతు బీమా, వ్యవసాయ యాంత్రీకరణ, రైతు వేదికల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రైతుల ఆదాయం పెంపుదలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా ప్రధాన కాలువ పనులు పూర్తిచేసి పంపు హౌసులను ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో కొత్త ఆయకట్టు అభివృద్ధి, చెరువుల ఆయకట్టు స్థిరీకరణకు సాగునీటి వసతులు కల్పించేందుకు ఉప కాలువల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు గృహాలు మంజూరు చేసి గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారికి



గౌరవప్రదమైన జీవనం అందించబడుతుందన్నారు. ఉద్యానవన, పట్టు పరిశ్రమల రంగంలో జిల్లాకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్, కోకో వంటి పంటల సాగుతో పాటు బిందు సేద్య పథకం ద్వారా రైతులకు రాయితీతో ఆధునిక సాగు పరికరాలు అందించి నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా వ్యవసాయ రంగంతో సహా అన్ని రంగాలకు నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తూ పేద కుటుంబాలకు విద్యుత్ చార్జీల భారం తగ్గించడం జరుగుతుందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు తక్కువ ధరకు వంట గ్యాస్ సిలిండర్లు అందించి వారి దైనందిన జీవన వ్యయాన్ని తగ్గించడం జరిగిందని వివరించారు. పౌర సరఫరాల శాఖ ద్వారా చౌకధరల దుకాణాలు, మధ్యాహ్న భోజన పథకం, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా రైతులకు న్యాయం చేస్తూ వినియోగదారులకు సన్న బియ్యం అందచేస్తూ ఆహార భద్రత కల్పించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు, శిశువులు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి అంగన్వాడీ కేంద్రాలు, పౌష్టికాహార పథకాలు, ఆపరేషన్ స్మైల్, స్వయం ఉపాధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు. విద్యారంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పీఎం శ్రీ పాఠశాలలు, గ్రంథాలయాల ఏర్పాటు, పదో తరగతి ఫలితాల మెరుగుదలకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో ఆధ్యాత్మిక వైభవం





**దమ్మపేట ,మహా :** స్థానిక మండల కేంద్రంలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి వారి దేవాలయం సోమవారం భక్తి పారవశ్యంతో పులకించిపోయింది. కార్యక్రమానికి అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ,సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు , మాజీ శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు హాజరయ్యారు. ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.ముఖ్య అతిథులను ఆలయకమిటీ బృందం గౌరవ మర్యాద లతో సత్కరించారు. కోటి సంపూర్ణ భగవద్గీత పారాయణ యజ్ఞంలో భాగంగా నిర్వహించిన ఈ మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో విజయవంతంగా ముగిసింది.పూజ్య శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి దివ్య ఆశీస్సులతో, శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ వారి ఆజ్ఞానుసారం ఈ పవిత్ర కార్యక్రమం నిర్వహించబడింది. వారి అనుగ్రహంతో కార్యక్రమం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మాదుగుల రమ్యశ్రీ ఆధ్వర్యంలో సుమారు 1500 మంది సద్భక్తులు ఏకకంఠంతో భగవద్గీత పారాయణం చేయడం ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సహస్రగళ గీతా పారాయణంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక తరంగాలతో నిండిపోయింది. అశ్వారావుపేట, సత్తుపల్లి, బేతుపల్లి, కొండపావులూరు, చింతలపూడి, నూజివీడు తదితర పరిసర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని మహావిజయంగా మలిచారు. పారాయణానంతరం సుమారు 4,000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం భక్తిపూర్వకంగా నిర్వహించబడింది.ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి సత్యనారాయణ ,కమిటీ సభ్యులు ,గ్రామ పెద్దలు ,మహిళా భక్త బృందం తదితరులు చేసిన స్వామి సేవలను పలువురు కొనియాడారు.



## పాతకాలపు ఆహార పదార్థాల షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట ,మహా:** దమ్మపేట మండల కేంద్రంలో సోమవారం రాగి మాల్టు షాపును ఎమ్మెల్యే జారె ప్రారంభించారు. తిమ్మవరపు అన్నవరం దేవి దంపతులు ఏర్పాటు చేసిన రాగి జావ మొలకలు ఫ్రూట్స్ వంటి ఆరోగ్యకరమైన పాతకాలపు ఆహార పదార్థాల షాపును ఎమ్మెల్యే జారె ప్రారంభించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ మన పూర్వీకులు అనుసరించిన సంప్రదాయ ఆహార విధానం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు జావ మొలకలు పండ్లు వంటి పోషకాహారం పిల్లలు మహిళలు వృద్ధులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు నేటి పరిస్థితుల్లో జంక్ ఫుడ్?కు దూరంగా ఉండి సహజమైన ఆహారాన్ని అలవాటు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇలాంటి ఆహార పదార్థాల దుకాణం గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పడటం ద్వారా ప్రజల ఆరోగ్యంతో పాటు రైతులకు కూడా మేలు జరుగుతుందని స్థానిక రైతులు పండించిన ఉత్పత్తులకు మంచి మార్కెట్ లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ,చిన్నశెట్టి యుగంధర్, పట్టణ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మిరాకిల్ మైండ్స్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సత్తుపల్లి, మహా:** పట్టణ పరిధిలోని మిరాకిల్ మైండ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రత్నాకర్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం నుండి బ్రిటిష్ తెల్లదొరలను వెళ్లగొట్టి భారతదేశ సార్వభౌమాధికారానికి కాపాడుతూ ప్రజాస్వామ్యం ఏర్పాటు చేయడానికి డాక్టర్ భీంరావు అంబేద్కర్ ఆధ్వర్యంలో సుమారు రెండున్నర సంవత్సరాలు కష్టించి రాజ్యాంగం నిర్మించి దానిని అమలుపరుస్తున్న సందర్భంగా జరుపుకునే వేడుక గణతంత్ర దినోత్సవం అని, భారతదేశ సంస్కృతికి రాజ్యాంగం గీటురాయిగా వ్యవహరిస్తుందని రత్నాకర్ అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 60 మంది రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.దని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ,చిన్నశెట్టి యుగంధర్, పట్టణ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మువ్వన్నెల రెపరెపలు




**దమ్మపేట ,మహా :** మండలం లో పలు ప్రభుత్వ కార్యాలయాలు ,బ్యాంకులు ,పాఠశాల లో ,ఆశ్రమ పాఠశాలలో ,గురుకులాలలో సోమవారం 77 వ భారత గణతంత్ర దినోత్సవ సంబరాలు వైభవంగా నిర్వహించారు. ఈ నేపధ్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రమాదేవి ,రాంబాబు ల ఆధ్వర్యంలో నూతన పాలకమండలి సమక్షంలో ,పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ గావించారు . పియంశ్రీ ఉన్నత పాఠశాల లో ప్రధాన ఉపాధ్యాయులు ఉషారాణి పతాకాన్ని ఆవిష్కరించారు. పలు ప్రైవేటు పాఠశాల లో అధ్యాపక యాజమాన్యం చేత జెండావిష్కరణ గావించారు. మొత్తంగా మండలం లో మువ్వన్నెల జెండా రెపరెపలతో దేశభక్తిని చాటుకున్నారు.



# భారత రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి సమానంగా అందాలి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** భారత రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి సమానంగా అందాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. సుజాతనగర్ మండలంలోని నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత భారతరత్న అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జనగణమన గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మద్దెల శివకుమార్ మాట్లాడుతూ భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ తన అపరిమిత మేధస్సుతో ఎంతో శ్రమించి రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని పేర్కొన్నారు. రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళలు ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలకు కూడా రిజర్వేషన్ సౌకర్యం కల్పించబడిందని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తో పాటు సహ ఉపాధ్యాయులు ఎండి షఫీ అహ్మద్, పాఠశాల సిబ్బంది లావణ్య, రజిత, నరేష్, అంగన్వాడి టీచర్ ప్రమీల, గ్రామ పెద్దలు బరగడి ముత్యం, పకీర్, రాఘవులు, కనకరాజు, బండి రమేష్, మూడు గణేష్, రాములు, లక్ష్మయ్య, మారయ్య శేఖర్, గ్రామ ముఖ్య మహిళలు రత్తమ్మ, వెంకటమ్మ, పుల్లమ్మ, సుకన్య, శైలజ, భువనేశ్వరి, నవ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత హోమియో మందుల పంపిణీ



**బూర్గంపహాడ్ మహా:** మాస్టర్ ఈకే ఆధ్యాత్మిక సేవా సంస్థ సారపాక శాఖ ద్వారా బూర్గంపహాడ్ మండల కేంద్రం లోని భారతీభవన్ లో గ్రామ సేవా యజ్ఞం ఉచిత హోమియో వైద్య శిబిరం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి బూర్గంపహాడ్ లోని సుమారు వందమంది రోగులకు ఉచితంగా హోమియో మందులు అందజేశారు. ఈ సందర్భంగా మాస్టర్ ఈకే వైద్యాలయం నిర్వాహకులు వ్యాసముని మాట్లాడుతూ బూర్గంపహాడ్ మండలంలోని సారపాక లో ఉచిత హోమియో వైద్య సేవలను గత 42 సంవత్సరాలుగా అందిస్తున్నామని తెలిపారు. అన్ని రకాల అనారోగ్య సమస్యలకు ఉచితంగా మందులు అందిస్తున్నామని తెలియజేశారు.ఈ శిబిరానికి రాలేకపోయినా వాళ్లు సారపాక లో గల హోమియో వైద్యాలయంలో ప్రతి శని,ఆదివారాలలో ఉచిత సేవలు పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా భావంతో సుమారు 20 మంది వరకు రోగులకు ఉచిత మందులు అందించే విషయంలో నిర్వాహకులకు సహకారంగా తమ సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జూలూరుపాడు, మహా:** మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్, అనుబంధ సంఘాల కార్యాలయాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్వతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాల లేసి ఘన నివాళులర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా రెండు శతాబ్దాలు ఆంగ్లేయుల కబంధ హస్తాలలో బందీగా ఉన్న భరతమాత బానిస సంకెళ్ల విముక్తి కోసం స్వతంత్ర పోరాటంలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన స్వతంత్ర సమరయోధులు సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ, భగత్ సింగ్, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సుఖదేవ్, రాజ్ గురువు చరిత్రను, పోరాటపటిమను గుర్తు చేశారు. వందేమాతరం, భారత్ మాతాకీ జై, బోలో స్వతంత్ర భారత్ కి జై అంటూ నినదించి తమ దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, విద్యార్థులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



# గణతంత్ర దినోత్సవం సాక్షిగా అంబేద్కర్‌కు అవమానం

**జూలూరుపాడు, మహా:** మండల వ్యాప్తంగా సోమవారం జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సాక్షిగా మండలంలోని కొన్ని గ్రామపంచాయతీలలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అవమానం జరిగిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సాయి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయుని చిత్రపటాన్ని జెండా ఆవిష్కరణలో పెట్టకపోవడానికి తీవ్రంగా ఖండించారు. దీని పై మండల అధికారులు వెంటనే స్పందించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని సాయికుమార్ కోరారు.

# రక్తదానం చేసిన సర్పంచ్ హేమలత

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం పోలంపల్లి లో సోమవారం సర్పంచ్ ధారావత్ హేమలత బాలాజీ ఆధ్వర్యంలోఆశ్రయ స్వచ్ఛంద సంస్థ మెగా రక్తదాన శిబిరం ను నిర్వహించింది. యూపీఎస్ పోలంపల్లి లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సర్పంచ్ ధారావత్ హేమలత, ఆమె భర్త బాలాజీ లు స్వయంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం చేయాలని ఉద్దేశంతో పోలంపల్లి యువత, సర్పంచ్ ధారావత్ హేమలత ఉమ్మడిగా నిర్ణయించుకొని గణతంత్ర దినోత్సవన మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినారు. సర్పంచ్ హేమలత మాట్లాడుతూ తల సేమియా వ్యాధిగ్రస్తులకు నిత్యము రక్తం ఎంతో అవసరం వారి జీవన ప్రమాణాలు పెంచడానికి యువత ముందుకు రావడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోతు సర్వన్, మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కళ్యాణ్, నవీన్, గ్రామ పెద్దలు భూక్యబద్రు, వినాయక్, మునీరామ్, లక్ష్మణ్, సూరపాక స్వామి, వర్ల మోహన్, ఈసం సునీత, అలెం ప్రభాకర్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేను లోకల్ నన్నెవరేం చేయలేరు

**దమ్మపేట ,మహా:** తాను ఇక్కడ ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిలో పనిచేస్తూ గత కొంతకాలంగా ఈ ప్రాంతంలోనే పాతుకు పోయి ,ఆస్తులు కూడబెట్టుకున్న నేపథ్యంలో "నేను ఇక్కడ లోకల్ ...నన్నెవరేం...పీ...లేరంటూ...సవాల్ లు విసురుతూ తోటి ఉపాధ్యాయుల పై హల్ చల్ చేస్తూ పబ్బం గడుపుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎందరో ఉపాధ్యాయులు మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుంటూ ,విద్యార్థుల ను ఉన్నత స్థానంలో నిలపాలని ఆలోచించే ఉపాధ్యాయ వృత్తికే కళంకం తెచ్చేలా ఇతగాని ప్రవర్తన ఉండటం దురదృష్టం అంటూ కొందరు ఆవేదన చెందుతున్నారు. ఇతగాడికి ఇప్పటికే జిల్లా కలక్టర్ నుండి పలుమార్లు మొట్టికాయలు వచ్చిన సందర్భాలు కూడా అనేకం ఉన్నాయని తోటి ఉపాధ్యాయులు కొందరు నొసలు చిట్లిస్తున్నారు. డ్యూటీ చేస్తూన్నట్లు హాజరైతే ఉంటుంది గానీ ,పాఠశాల సమయాలలో ఎక్కువగా భయటనే తరచుగా కనిపించడం ఇతగాడికి సర్వసాధారణం గా మారినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. అసలే ఆరోగ్యం అంతంతమాత్రంగానే ఉండటంతో సహచర ఉపాధ్యాయులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తూ ,కలుపుకుపోతున్నా గానీ ఇతగాడు చేసే వింత ప్రేలాపనలు కొందరిని బాగా ఇబ్బంధులకు గురిచేస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇతగానికి తన కుటుంబంలో సహచర ఉపాధ్యాయ ఉద్యోగం ఉండటంతో ప్రతినెలా జీతంగా లక్షల్లో వచ్చే నగదు చాలదన్నట్లుగా పాఠశాల లో చేయించే చిన్న చిన్న పనులలో కూడా కమీషన్ల కోసం కక్కుర్తి పడుతుంటారని , అదేమిటని ప్రశ్నిస్తే...నీ సంగతి నాకు తెలియనిది కాదు...నేను ఇక్కడ లోకల్ చంటి నంటూ ఉన్నత స్థాయి ఉద్యోగులను కూడా బెదిరింపు లకు గురి చేస్తుంటారని ఆరోపణలు వస్తున్నాయి.

# క్రికెట్ పోటీలు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్



**కారేపల్లి, మహా:** ఆటలతో ఆరోగ్యంతో పాటు ఐకమత్యం బలపడుతుందని వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ అన్నారు. సోమవారం కారేపల్లి మండల పరిధిలోని తోడితలగూడెం సర్పంచ్ బానోత్ ప్రియాంకా ఆధ్వర్యంలో నాలుగు మండల స్థాయి క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు.ఈ పోటీలను వైరా మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆటలు ఆడడం ద్వారా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా మానసిక శారీరక దృఢంగా ఉంటారన్నారు.గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తి చాటుకోవాటం ముఖ్యమని క్రీడాకారులకు సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ప్రియాంక దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర వీరన్న, వాంకుడోత్ విజయ్, గుగులోతు హరు. రవి, రాహుల్, సుజాత, కళ్యాణ్, సుధాకర్, థామస్ తదితరులు పాల్గొన్నారు.



మహా పత్రిక

ANN తెలుగు



## మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**కారేపల్లి, మహా:** సింగరేణి మండలంలో గణతంత్ర దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జండాను ఎగరవేశారు. తహసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ అనంతల రమేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎమ్మార్సీలో ఎంఈఓ దుగ్గిరాల జయరాజ్, పోలీస్ స్టేషన్లో ఎస్సై బైరు గోపి, సొసైటీ కార్యాలయంలో కార్యదర్శి బొల్లు హనుమంతరావు, మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్, జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేశారు.

## పాఠశాల అభివృద్ధికి దాతల ఆర్థిక సహాయం



**నేలకొండపల్లి, మహా:** ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కి గ్రామస్తులు ముందుకొచ్చారు. మండలం లోని కట్టుకాచారం ప్రాథమికోన్నత పాఠశాల లో సోమవారం ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల అభివృద్ధి కి కొరాదు వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం మనవడు సాఫ్ట్వేర్ ఇంజనీర్ శ్రీకాంత్ రూ.5 లక్షల ను ప్రకటించారు. అదే విధంగా మెరిట్ స్కాలర్షిప్ కింద ప్రతీ ఏటా అన్ని తరగతుల విద్యార్థులకు అందిస్తానని ప్రకటించారు. స్థానిక ఉప సర్పంచ్ నెల్లూరి మోహన్రావు విద్యార్థుల దాహార్తి కోసం రూ.50 వేల విలువైన వాటర్ కూలర్ ను అందించారు. గ్రామానికి చెందిన ఏటుకూరి చిన్న పుల్లయ్య మధ్యాహ్నం భోజనం కు అవసరమైన వంట గ్యాస్ స్టౌవ్ ను బహుకరించారు. గోపాలమిత్ర సంఘం జిల్లా బహుమతులు అందిస్తున్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయురాలు సునంద దేవీ రూ.2016 ను పాఠశాల క్రీడలకు ప్రోత్సాహం గా అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాందాసు మాట్లాడారు...పాఠశాల అభివృద్ధి లో భాగస్వామ్యులు అవుతున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాణావత్ సైదులు, మాజీ సర్పంచ్ కోటి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు బోయపాటి రాంబాబు, పుల్లయ్య, ఉపాధ్యాయులు ఇటిక్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నేలకొండపల్లి, మహా:** మండలం లోని వివిధ గ్రామాలలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని పంచాయతీ కార్యాలయాలలో సర్పంచ్ లు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఎంపీడీఓ యర్రయ్య, తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు ఆయా కార్యాలయాలలో జెండాలను ఎగురవేశారు. పలు ప్రవేట్, ప్రభుత్వ విద్యాసంస్థలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణ లో విశేషంగా ఆకట్టుకున్నారు. క్రీడల లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## ఉత్తమ సేవలకు అవార్డులు

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం చెందిన అధికారులు ఉపాధ్యాయులు తమ రంగంలో ఉత్తమ సేవలు అందించినందుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్నారు. కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా పనిచేస్తున్న నాగరాజకుమారి, సింగరేణి పంచాయతీ సెక్రెటరీ నెహ్రూ కలెక్టర్, సీపీ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అజ్మీర శివ నాయక్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ చేతుల మీదుగా అందుకున్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థ కు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఉత్తమ సింగరేణియన్ అవార్డును భాగ్యనగర్ తండా కు చెందిన గుగులోత్ బావుసింగ్ కు సంస్థ సిఎండి కృష్ణ భాస్కర్ చేతుల మీదుగా అందుకున్నారు. పోస్ట్ ఆఫీస్ లో ఉత్తమ సేవను అందించినందుకు గాను మాణిక్యారం డిపిఎం బుసరాజు రామకృష్ణ, బోటి తండా బిపిఎం ఐ సాయి, కారేపల్లి ఏబిపియం రియాజ్ లు పోస్టల్ జిల్లా సూపరిన్టెండెంట్ వీరభద్ర స్వామి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు ఉత్తమ అవార్డులు అందుకున్న అధికారులు ఉపాధ్యాయులను ఆయా శాఖల ఉద్యోగులు అభినందనలు తెలిపారు.తంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని పంచాయతీ కార్యాలయాలలో సర్పంచ్ లు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఎంపీడీఓ యర్రయ్య, తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు ఆయా కార్యాలయాలలో జెండాలను ఎగురవేశారు. పలు ప్రవేట్, ప్రభుత్వ విద్యాసంస్థలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణ లో విశేషంగా ఆకట్టుకున్నారు. క్రీడల లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విజేత గా అంకంపాలెం జట్టు 50,116లు అందించిన ఎమ్మెల్యే



**దమ్మపేట ,మహా:** మండలంలోని అంకంపాలెం పంచాయతీ లో గత వారం రోజులుగా ,ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్ జిల్లా ల క్రికెట్ టోర్నీలో మొదటి బహుమతిని అంకంపాలెం జట్టు కైవసం చేసుకుంది. సోమవారం జరిగిన తుది క్రీడల్లో అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలైన అంకంపాలెం జట్టు క్రీడాకారులకు యాభై వేల నూట పదహార్లు నగదు బహుమతితో పాటుగా చాంపియన్ కప్ ను అందించారు. రన్నర్ గా మిగిలిన తిరుమలకుంట జట్టుకు ముప్పైవేల పదహార్లు నగదు ప్రోత్సాహకాన్ని మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ప్రకటించారు. మూడవ బహుమతి గా ఇరవై వేల నూట పదహార్లు నగదు బహుమతిని దమ్మపేట మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు అందించగా ,స్థానిక సర్పంచ్ గురుమూర్తి పదివేల నూట పదహార్లు నాల్గవ బహుమతిగా క్రీడాకారులకు అందించారు. వివిధ ప్రాంతాల మధ్యన స్నేహ పూర్వక ,ఆరోగ్య సంబంధాలను పెంపొందించుకోవడానికి క్రీడలు దోహదపడతాయని పలువురు ప్రముఖులు వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ,స్థానికులు ,కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.



## శభాష్ ఎంప్లాయిస్

**నేలకొండపల్లి, మహా:** ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేసేందుకు సహకరిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. మండలం లో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ...వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన వారిని సోమవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మొత్తం 15 మంది వివిధ శాఖలలో ఉద్యోగులను గుర్తించి వారిని మండల పరిషత్ కార్యాలయం లో సన్మానించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడారు.... ప్రభుత్వ పాఠశాల బలోపేతంలో భాగస్వామ్యం అవుతున్న ఉద్యోగులు స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, సొసైటీ మాజీ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ కార్యదర్శిగా గుగులోత్ నెహ్రూ



**కారేపల్లి, మహా:** 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాలను సోమవారం అందుకున్నారు.ఈ క్రమంలో సింగరేణి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న గుగులోత్ నెహ్రూ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన నెహ్రూకు ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపివో రవీంద్రప్రసాద్,పంచాయతీ కార్యదర్శులు అభినందించారు.

## గ్రామదీపికల మండల కమిటీ అధ్యక్షురాలిగా పార్వతీబాయ్



**నేలకొండపల్లి, జనవరి 26 మహా:** గ్రామ దీపికల (వీవోఏ) సంఘం మండల కమిటీ అధ్యక్షురాలు గా పార్వతిబాయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో సోమ వారం నిర్వహించిన సంఘం సమావేశంలో మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలు గా రాజపుత్ర పార్వతీబాయ్, ఉపాధ్యక్షురాలు గా సుధారాణి, కార్యదర్శి గా శ్రీలక్ష్మి, జాయింట్ సెక్రటరీ గా శేషమ్మ, కోశాధికారిగా ఉమామహేశ్వరీ, గౌరవ సలహాదారులుగా రాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉమాదేవి, గౌరవ అధ్యక్షులు గా నాగమణి, రూపారాణి, ఈసీ సభ్యులు గా వెంకటలక్ష్మి, రేణుక, శైలజ, విజయ, ఝాన్సీ, నాగమణి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# విద్యాప్రమాణాల పెంపుదలకు ఉపాధ్యాయులే ప్రామాణికం

దమ్మపేట ,మహా: గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలంటే ఉపాధ్యాయులే కీలకపాత్ర పోషిస్తూ ,ప్రామాణికంగా ఉంటారని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పేర్కొన్నారు. 77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం మొద్దులగూడెం పాఠశాల లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అంటే కేవలం చదువు ఒక్కటే కాదని మానవ మనుగడకు చేసే ప్రతి చేతిపని కూడా విద్యగానే పరిగణించవచ్చు నంటూ తెలిపారు. జ్ఞానాన్ని ప్రసాదించే విద్యా లక్ష్మీ సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానంటూ పేర్కొన్నారు. ఎందరో మేధావులను తీర్చిదిద్దగల మహా శక్తి కేవలం ఉపాధ్యాయ వృత్తిలోనే ఉందని ,దేశానికి పేరు ప్రఖ్యాతులు సంపాదించే క్రీడాకారులను ,శాస్త్రవేత్తలను ఉపాధ్యాయులు మాత్రమే అందించగలరనే ధృడమైన నమ్మకం గల ఉపాధ్యాయుడిగా తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మంగాపురంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నేలకొండపల్లి, జనవరి 26 మహా: మండలంలోని మంగాపురం గ్రామంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు సర్పంచ్ దిరావత్ అశోక రాణి( రాధాకృష్ణమూర్తి) గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో జెండాను ఎగరవేశారు. చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలో విశేషంగా ఆకట్టుకున్నాయి. క్రీడలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం హెడ్మాస్టర్ ఆనంద సర్పంచ్, ఉప సర్పంచ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాధాకృష్ణ, భూక్య గోత్రియ నాయక్, భూక్య సితియా నాయక్, తేజావత్ కోటేశ్వరావు, పాలకమండలి సభ్యులు, భూక్య సుధాకర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వన దేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే డా.తెల్లం దంపతులు

భద్రాచలం, మహా: మేడారం వన దేవతలు శ్రీ సమ్మక్క – సారలమ్మ తల్లులను భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సతీమణి ప్రవీణ కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.తల్లులకు ప్రత్యేక పూజలు చేశారు. భద్రాచలం నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఎమ్మెల్యే డా.తెల్లం దంపతుల వెంట ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ , ఎండి నవాబ్ తదితరులు ఉన్నారు.





## మహా దినపత్రిక నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు

తల్లాడ, మహా: పత్రికా రంగంలో దూసుకుపోతున్న మహా దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఖమ్మం జిల్లా తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు చిన్నబ్బాయి సోమవారం ఆవిష్కరించారు. మహా దినపత్రిక ఖమ్మం జిల్లా తల్లాడ మండలం, సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తున్న, పగిడిపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ క్యాలెండర్ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఆయనతోపాటు పలువురు అధికారులు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల సమస్యలను వెలికి తీయడంతో పాటు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ వాటిని పరిష్కరిస్తున్న మహా యాజమాన్యాన్ని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి ఎంపీడీవో శ్రీధర్ రాజు ఎంపీ ఓ సురేష్ బాబు వార్డు మెంబర్లు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..



తల్లాడ,, జనవరి, 26, (మహా న్యూస్): 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం తల్లాడ మండల సర్పంచులు, అధికారులు జాతీయ జెండాలను ఎగరవేశారు. తల్లాడ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కరుణాకర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీధర్ రాజు, పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకటకృష్ణ, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో తాజుద్దీన్, తల్లాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు చిన్నబ్బాయి మువ్వెన్నెల జండాలను ఎగరవేశారు. అంతేకాకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు జాతీయ జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మహనీయుల సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వైరా మూడో వార్డులో కౌన్సిలర్ బరిలో ఏదునూరి శ్రీను



వైరా, జనవరి, 26, (మహా): వైరా మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డులో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా ఆ పార్టీ మండల నాయకులు ఏదునూరి శ్రీనువాసరావు బరిలో ఉండనున్నారు. పార్టీ కోసం నిరంతరం పనిచేసిన ఆయన ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నారు. ఈ మేరకు పార్టీ అధిష్ఠానానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడో వార్డులో ప్రజలందరికీ అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా తన వంతు సహాయ సహకారాలను అందించినట్లు వెల్లడించారు. కౌన్సిలర్ గా వార్డు ప్రజలకు సేవలు అందించేందుకు ఎన్నికల బరిలో ఉంటున్నానని, వార్డులోని ప్రజలు ఆలోచించి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.



# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా...

తల్లాడ, జనవరి 26( మహా): మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు, గ్రామ సెక్రెటరీ కవిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన గణతంత్ర వేడుకలలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కోడూరు వీరకృష్ణ ఉమాదేవి పాల్గొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శమని ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా స్వాతంత్ర సిద్ధించిందని, వారి మేధా కృషితోనే, మన రాజ్యాంగ రూపుదిద్దుకుందని కొనియాడారు. ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్ వర్ధిల్లుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ వేడుకలలో ఉప సర్పంచ్ నాగలక్ష్మి, వార్డ్ మెంబర్లు కృష్ణవేణి, దుర్గారావు, వెంకట్రావు, వెంకటేశ్వర్లు, వెంకటి, గ్రామ సెక్రెటరీ కవిత, హెచ్ఎం వేణమ్మ, గ్రామ పెద్దలు కాపా అప్పయ్య, వెంకటేశ్వరరావు, రామారావు, దుందేటి పెద్దబాబు, శ్రీనివాసరావు,ఇలా సాగరపు శ్రీను, కోడూరు రామయ్య, నారపోగు నాగేశ్వరరావు, బొగ్గుల పాల పుల్లారెడ్డి, గుండ్ల బాలకృష్ణ, బొడ్డు కృష్ణ,ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు అశోక్, సీనియర్ నాయకులు వీరయ్య, తల్లాడ మండల లైన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు, సత్యం, పెద్ద మాదిగ వెంకటేశ్వర్లు, సింహాద్రి, ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహారావు,వెంకట్, లక్ష్మణ్, నరసింహారావు, కృష్ణ, రాజశేఖర్, దేవదానం, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ సంబరాలు

తల్లాడ, మహా : తల్లాడ మండలంలోని పినపాక నందలి డాన్ బోస్కో పాఠశాలలో ఘనంగా భారత దేశ 77వ గణతంత్ర దినోత్సవ ఉత్సవాలు జరిగినాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా డాన్ బోస్కో వివారణ గురువులు ఫాదర్. రాజేష్ , గౌరవ అతిథులుగా పినపాక నందలి ఆక్సిలియం సేవాసదన్ సుపీరియన్ సిస్టర్. కమల , డాన్ బోస్కో పాఠశాల అడ్మినిస్ట్రేటర్ ఫాదర్. రాజీవ్ మరియు ప్రధానోపాధ్యా యులు ఫాదర్. ప్రదీప్ రెడ్డి,పాల్గొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పుష్పమాలతో మరియు కొబ్బరికా యలతో నివాళులర్పించిన పిమ్మట, ఈ మహోన్న తమైన సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

# రాజ్యాంగ విరుద్ధమా... అధికార దుర్వినియోగమా

- రిపబ్లిక్ డే ఆనవాయితీని మంట కలిపిన అధికారులు
- జీపీ సెక్రటరీ లు ఆవిష్కరించాల్సిన జాతీయ జెండాలను సర్పంచులు ఎగరేశారు
- కారేపల్లి మండలంలో 41 జీపీల్లో సర్పంచులే జెండా ఆవిష్కరించారు



**కారేపల్లి, మహా:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ రాజధానిలో భారత రాష్ట్రపతి జాతీయ జెండాను ఆవిష్కరించారు... రాష్ట్ర రాజధానిలో గవర్నర్ త్రివర్ణ పతాకం ఎగురవేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో కలెక్టర్ జెండాను ఎగరవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జెండాను ఆవిష్కరించారు. కారేపల్లి మండలంలోని అన్ని గ్రామపంచాయతీలల్లో జీపీ సెక్రెటరీలు ఉండగా సర్పంచులతోనే జెండాలను ఆవిష్కరించారు. జిల్లా పంచాయతీ అధికారి టెలి కాన్ఫరెన్స్ ఆదేశాల మేరకు సర్పంచులు ఎగురవేశారని మండల అధికారులు స్పష్టం చేశారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, రిపబ్లిక్ డే రోజు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా ప్రతినిధులు ఎగురవేయడం రాజ్యాంగ దినోత్సవ ఆనవాయితీని మంట గలి పారని రాజ్యాంగ స్ఫూర్తి కి నేషనల్ పాలసీ కి అధికారులు విరుద్ధంగా వ్యవహరించినట్లు పలువురు రాజకీయ నాయకులు పేర్కొంటున్నారు. 1950 జనవరి 26న దేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. గణతంత్ర రాజ్యంగా భారత్ ఆవిర్భవించి 77 ఏళ్లయింది. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా పల్లెలు పరుగులు పెడుతుండగా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా కొందరు అధికారులు కొత్త ఒరవడిని సృష్టించి ఆనవాయితీలను అభాసు పాలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఎప్పుడూ లేనివిధంగా జిల్లా వ్యాప్తంగా సర్పంచులతో జాతీయ జెండాలను ఆవిష్కరింపజేసిన జిల్లా అధికారులు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారా? అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్య అతిధులైన ఫాదర్. రాజేష్ తన సందేశములో భారత రాజ్యాంగంలోని నాలుగు స్తంభాలైన న్యాయము, స్వేచ్ఛ, సమానత్వము మరియు సోదర భావములతో కూడిన నాలుగు అంశాలపై తనదైన శైలిలో సభాముఖంగా సందేశమును అందజేశారు. అనంతరం సిస్టర్ కమల దేశభక్తి గీతం పాడి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు, అతిధులందరికీ, మిఠాయిలు పంచిన పిదప వివిధ దేశభక్తి గీతాలకు నృత్య ప్రదర్శనలు చేసిన పిదప ఈ సంబరాలకు ముగింపు పలికారు.



# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## సమానత్వ భారత నవ సమాజం కోసం ప్రతి పౌరుడు కృషి చెయ్యాలి

## ఆగపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ కొత్త యాకన్న



**దంతాలపల్లి, మహా:** మండల పరిధిలోని ఆగపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కొత్త యాకయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాతృభూమి కోసం ఎందరో మహానీయులు తమ ప్రాణాలను త్యాగప్రాయంగా అర్పించిన ఫలితంగా మనకు భారత రాజ్యాంగం లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆ మహానీయులను స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. రాజ్యాంగ విలువలు, ఆశయాలకు లోబడి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా జీవించాలని పిలుపునిచ్చారు. ఎలాంటి భేదాభిప్రాయాలు లేని సమానత్వ భారత నవసమాజం కోసం రాజ్యాంగం రచించబడిందని పేర్కొన్నారు. అధికారులు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని, ప్రతి అర్హులైన పౌరులకు ప్రభుత్వ ఫలాలు అందించినప్పుడే మన భారత రాజ్యాంగానికి సార్ధకత ఉంటుందని అన్నారు. భారతదేశానికి రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవం అత్యంత విశిష్టమైనది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొమ్ము లావణ్య , గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, అధికారులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

